క్లుప్తంగా

బాధితులకు సహాయం



బాధితులకు సామగ్రి అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

రాజాం సిటీ: ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణానికి చెందిన బత్తిన సీతారాం, బత్తిన సరోజినిల ఇళ్లు కూలిపోయాయి. వీరికి రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు మంగళవారం కిచెన్‌సెట్, దుప్పట్లు అందజేశారు. రెడ్‌క్రాస్ సభ్యులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, పండూరు వేణుగోపాల్, చందక మన్మధరావు, పి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అభినందన



రామమూర్తినాయుడును సత్కరిస్తున్న హుదా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

బొబ్బిలి: గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర డైరెక్టర్‌గా ఎంపికైన పట్టణ ట్రిపుల్‌ఎస్ డిగ్రీ, వాసవీ జూనియర్ కళాశాలలు, శ్రీనిధి డిజీ పాఠశాలల అధినేత రౌతు రామమూర్తి నాయుడును స్థానికులు మంగళవారం అభినందించారు. పట్టణంలోని రామమూర్తి స్వగృహానికి వెళ్లి స్థానిక హుదా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు దుశ్శాలువతో సత్కరించారు.పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలిపారు.

ఘనంగా నాగపంచమి పూజలు



పూజలందుకుంటున్న సుబ్రహ్మణ్య స్వామి

బొబ్బిలి: నాగ పంచమి పర్వ దినం సందర్భంగా పట్టణంలోని దాడితల్లి అమ్మ వారి ఆలయంలో పురోహితులు పిండిప్రోలు మణికుమార్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు.ఆలయంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యస్వామికి పట్టణానికి చెందిన వారితో పాటు చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలు చేశారు. వారికి పురోహితులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆగస్టు 13లోగా దరఖాస్తు చేసుకోవాలి

తెర్లాం: జవహర్ నవోదయ విద్యాలయంలో 2026–2027 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం వచ్చేనెల 13లోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఈఓ జె.త్రినాథరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు గడువును పెంచారని, విద్యార్థులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ ఎరకయ్య

రేగిడి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేసేలా క్లస్టర్ ఇన్‌చార్జిలు బాధ్యత వహించాలని ఎంఈఓలు ఎం.వి.ప్రసా దరావు, బి.ఎరకయ్య సూచించారు. స్థానిక ఎమ్మార్సీలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం , మౌలిక సదుపాయాల కల్పన, తరగతుల నిర్వహణ చక్కగా ఉండాలని అన్నారు. బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. వివరించారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



వంగర: తలగాంలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ రఘునాథాచారి

వంగర/ సంతకవిటి: ప్రజలు తమ నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని వంగర ఎంపీడీఓ ఎస్.రఘునాథాచారి, సంతకవిటి డిప్యూటీ ఎంపీడీఓ ఎస్.శ్రావణకుమార్ అన్నారు. వంగర మండలంలోని తలగాం గ్రామంలో ఎంపీడీఓ రఘునాథాచారి, సంతకవిటి మండలంలోని బిల్లాణి, తలతంపర గ్రామాల్లో డిప్యూటీ ఎంపీడీఓ శ్రావణకుమార్ మంగళవారం పర్యటించారు.గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లు చేపడుతున్న ఇంటింట చెత్త సేకరణ పనులను, తాగునీటి వనరులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

నీరు రాదు..సాగు సాగదు..!

- చుక్కనీరందించని తోటపల్లి కాలువలు
- ఎండిపోతున్న వరినారుమడులు
- ఎత్తులో పొలాలు, దిగువన కాలువలు



బొద్దాం వద్ద తోటపల్లి ప్రధాన కాలువ



ఆగూరు వద్ద చుక్కనీరు లేని తోటపల్లి పిల్లకాలువ



ఆగూరు వద్ద ఎండిపోతున్న వరిపంటపొలాలు

రాజాం: సాగునీరందక మండల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండకు ఎండిపోతున్న వరినారుమడులను కాపాడుకోలేక కన్నీరు పెడుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు చిటపట చినుకులే తప్ప ఓ మోస్తారు వర్షాలు కూడా కురవకపోవడంతో చెరువుల్లో, బావుల్లో నీరు లేదు. ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులకు గడ్డు పరిస్థితి ఎదురయ్యేలా ఉంది. రాజాం మండలంలో ఖరీఫ్ వరి సాధారణ సాగు విస్తీర్ణం 6వేల ఎకరాలు, మొక్కజొన్న సాగు విస్తీర్ణం 2వేల ఎకరాలు కాగా ఈ పంటలకు సాగునీటి కొరత ఏర్పడింది. బోరు బావులున్న చోట తప్ప సాగునీటి కాలువలు, చెరువుల కింద ఆయకట్టు భూముల్లో ఇంకా వరి నాట్లు పడలేదు.

తోటపల్లి నీరే ఆధారం

పిల్లకాలువ సాగునీరే ఆదారంప్రధాన కాలువ ఆధారిత భూములు కంటే పిల్లకాలువల ఆధారంగానే రాజాం మండలంలో అధికంగా సాగుభూములున్నాయి. దోసరి, గడిముడిదాం, అమరాం, ఆగూరు, కంచరాం, రాజయ్యపేట, బొద్దాం, గార్రా జుచీపురుపల్లి, అంతకాపల్లి, పాగిరి తదితర గ్రామాల పొలాలకు తోటపల్లి పిల్లకాలువల ద్వారా సాగునీరు అందాల్సి ఉంది. ఈప్రాంతాల్లోని కాలువల్లోకి ఇంతవరకూ చుక్క నీరు రాలేదు. ఫలితంగా ఆయకట్టులోని వరి నారుమడులు ఎండిపోతున్నాయి. నారుమడు లకు నీటి తడులు అందించేందుకు దగ్గర్లో ఎలాంటి నీటి వనరులు లేకపోవడంతో తోటపల్లి కాలువలపైనే ఆధారపడి ఎదురుచూస్తున్నారు. అటు ఒక్క చుక్క వర్షపునీరు కూడా ఈ ప్రాంతాల్లో నిలవలేదు. చెరువులు, సాగునీటి కుంటలుసైతం ఇంకిపోయాయి. పెరుగదల దశలోని మొక్కజొన్నపంట సైతం నీరు లేక ఎండిపోతోంది.

అందనంత దిగువున తోటపల్లి

తోటపల్లి ప్రధాన కాలువ మండలంలో కంచరాం దగ్గర నుంచి బొద్దాం వరకూ విస్తరించి ఉంది. ఈ ప్రధాన కాలువ పొలాలు కంటే చాలా లోతులో ఉండడంతో ఆయకట్టు రైతులు ఇంజిన్లతో నీటిని తోడుకోవాల్సి ఉంటుంది.ఎగువ ప్రాంతంలోని స్లూయిస్‌లు ద్వారా పిల్లకాలువలకు నీరు వచ్చి పంటపొలాలకు సాగునీరును అందించాల్సి ఉంది. గతేడాది వరకూ వర్షాలు అనుకూలించడం, పిల్లకాలువలు ద్వారా అడపాదడపా సాగునీరు రావడంతో ఖరీఫ్ గట్టెక్కింది. ఈఏడాది చుక్క నీరు కూడా ఈ కాలువలు ద్వారా రాలేదు. ఫలితంగా కాలువ ఆయకట్టులో పంటలకు నీటి కొరత ఏర్పడింది. తోటపల్లి నీరు అందకపోవడంతో పాటు వరుణుడు కరుణించకపోవడంతో పంటలు సాగు చేసేదెలా అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తోటపల్లి కాలువకు సంబంధించి ఒక్క అధికారి కూడా తమకు అందుబాటులోకి రావడంలేదని రైతులు వాపోతున్నారు.

పంటలు ఎండిపోతున్నాయి..



మా గ్రామంలోని పంటపొలాలకు తోటపల్లి పిల్లకాలువ సాగునీరే ఆధారం. గతేడాది ఖరీఫ్ చివరి సమయంలో అధికారులు చేతులెత్తేశారు. ఈఏడాది ఆరంభంలోనే చుక్కలు చూపిస్తున్నారు. తోటపల్లి కాలువలు ద్వారా నీరు రాక వరి పంటలు ఎండిపోతున్నాయి.

– కోనారి అప్పారావు, రాజాం మండల వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షుడు

సాగునీరందించేందుకు చర్యలు

మండలంలో తోటపల్లి కాలువలో ఆశించిన మేర సాగునీరు రావడంలేదు. నీటి ప్రవాహం పెంచి, పిల్లకాలువలకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటాం. రాజాంలోని మొత్తం ఆయకట్టకు సాగునీరందేలా చర్యలు చేపడతాం.

– రాజేష్, తోటపల్లి కాలువ రాజాం ఏరియా జేఈ

ప్రయోజనం లేదు..



తోటపల్లి కాలువ మా గ్రామంలో పంటపొలాల పక్కనే ఉంది. లోతులో కాలువ ఉండడంతో పొలాలకు సక్రమంగా నీరందడం లేదు. ఎగువన ఉన్న పిల్లకాలువలు ద్వారా నీరు రావాల్సి ఉంది. ఈఏడాది ఆ నీరు కూడా రావడంలేదు. ఆయకట్టులోని వరినారుమడులు, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి.

– గెద్దాపు అప్పలనాయుడు, కంచరాం, రాజాం మండలం

కూటమి పాలనలో అన్ని వర్గాలకూ అన్యాయం



కొండకవీధిలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను వివరిస్తున్న తలే రాజేష్

- 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ'లో డాక్టర్ తలే రాజేష్

రాజాం: కూటమి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకూ అన్యాయం జరుగుతోందని, చంద్రబాబునాయుడు ఏ ఒక్కరినీ విడిచిపెట్టకుండా అందరినీ మోసం చేస్తున్నారని రాజాం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ తలే రాజేష్ అన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోలో భాగంగా రాజాం పట్టణం లోని తెలగవీధి, కొండక వీధిలో మంగళవారం 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న వంచనను వివరించారు. అలాగే గతంలో జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలుచేసిన పథకాలను గుర్తు చేశారు. ఈసందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అబద్ధాలే అజెండాగా కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల హామీలను పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నేతలను అక్రమ అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. ఏ పథకాలు అమలు చేయకుండా, అభివృద్ధి పనులు చేపట్టకుండానే మొత్తం రాష్ట్రాన్ని తనఖా పెట్టి, అప్పులు ఆంధ్రా చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అంతా మేల్కోవాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చని కూటమి నాయకులను నిలదీయాలని, ఎన్నికలు ముందు ఇచ్చిన అబద్ధపు బాండ్లపై న్యాయ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, పార్టీ పెన్షనర్ల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పాలవలస శ్యామ్, పార్టీ కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగేంద్ర , నాయకులు వంజరాపు విజయ్‌కుమార్, పిచ్చుక శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీనివాసరావు, గంధవరపు హేమంత్, శాసపు వేణుగోపాలనాయుడు, గోకవలస బాబూరావు, తిరుమలరావు మాస్టారు, దూబ గోపాలం, గార సత్యనారాయణ, పిట్టా జగదీష్, అల్లెన జయలక్ష్మి, కోల రమ్య, దాసరి అనూష, కొల్లా ఆదినారాయణ పాల్గొన్నారు.

పరామర్శ



నవీన్‌ను పరామర్శిస్తున్న డాక్టర్ తలే రాజేష్, తదితరులు

రాజాం: మండలంలోని నందబలగ పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ యువనేత టంకాల నవీన్‌ను రాజాం నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ మంగళవారం పరామర్శించారు. నవీన్ అనారోగ్యం కారణంగా ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని, ప్రస్తుతం ఇంటి వద్ద కోలుకుంటున్నాడు. అతన్ని రాజేష్ పరామర్శించి ఆరోగ్యంపై వాకబు చేశారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాల నాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, నందబలగ పంచాయతీ సర్పంచ్ కొర్ను ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ బింగి సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం నియోజకవర్గ కన్వీనర్ తాడ్డి గోపాలకృష్ణ, నాయకులు తాడ్డి రాములు, తాడ్డి లక్ష్మునాయుడు, గేదెల సత్యం, తాడ్డి సూరిబాబు, తదితరులున్నారు.

కూటమిది ప్రజాకంటక పాలన



మహిళలకు చంద్రబాబు మోసాలను వివరిస్తున్న శంబంగి, వైఎస్సార్‌సీపీ నాయకులు

- 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'లో మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించి, శాంతిభద్రతలను గాలికొదిలేసి ప్రజాకంటక పాలన సాగిస్తోందని మాజీ ఎమ్మెల్యే, బొబ్బిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శంబంగి వెంకట చినఅప్పలనాయుడు విమర్శించారు. రీకాలింగ్ చంద్రబాబు మేని ఫెస్టోలో భాగంగా బొబ్బిలి పట్టణంలోని 8వ వార్డులో మంగళవారం'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. శంబంగి స్థానిక, మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి టీడీపీ కూటమి ఎన్నికల మేనిఫెస్టో పత్రాలను ప్రజలకు అందజేశారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేశామని చంద్రబాబు చెబుతున్నారనీ, ఆ హామీలు అమలు కాలేదని ఎవరైనా అంటే వారి నాలుక మందం కిందే లెక్కని అంటున్నారని మహిళలకు శంబంగి వివరించారు.మహిళలు, యువత స్పందిస్తూ మేనిఫెస్టో కచ్చితంగా అమలు అయ్యింది జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనేనని, హామీలను అమలు చేయకుండా చంద్రబాబుకాలయాపన చేస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. ధరల పెరుగుదల, పన్నుల పెంపు తప్ప చంద్రబాబు హయాంలో మరేవిధమైన సంక్షేమం లేదన్న విషయాన్ని గ్రహించాలని ప్రజలను శంబంగి కోరారు. ఇక్కడ ప్రజలకు బాండ్లు రాసిచ్చి సింగపూర్‌లో తన బాండ్లు ఎంతకు పెరిగాయో తెలుసుకునేందుకు వెళ్లిన చంద్రబాబు అట్నుంచి తిరిగొచ్చి రాష్ట్రం కోసమే వెళ్లానని సోది కబుర్లు చెప్పి ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకోవడం మినహా మరేం ఉండదన్నారు. అంతకు ముందు 8వ వార్డులో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి శంబంగి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు ఇంటి గోపాలరావు, ఎస్.వి.మురళీకృష్ణారావు, సీనియర్ నాయకులు తూముల భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల జిల్లా కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, వార్డు ఇన్‌చార్జి ముగిది మురళీకృష్ణ, పట్టణ జేసీఎస్ ఇన్‌చార్జి రేజేటి ఈశ్వరరావు(విసు), వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్వమిత్వ సర్వేకు సిద్ధం కావాలి



బొబ్బిలిరూరల్: సర్వేపై సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎంపీడీఓ రవికుమార్

రెండో విడత స్వమిత్వ సర్వేకు రికార్డులు సిద్ధం చేసి, సర్వేను సకాలంలో పూర్తి చేయాలని రాజాం, బొబ్బిలి, వంగర ఎంపీడీఓలు వి.శ్రీనివాసరావు, పి.రవికుమార్, ఎస్.రఘునాథాచారి, వంగర తహసీల్దార్ హరి రమణారావు పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఆయా మండలాల మండల పరిషత్ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల డిజిటల్, ఇంజినీ రింగ్ అసిస్టెంట్లకు స్వమిత్వ సర్వేపై మంగళవారం ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. గ్రామ కంఠాలు గుర్తించడం, జిరాయితీల హద్దుల నిర్వహించడం, ప్రభుత్వ స్థలాలు మార్కు చేయడం, కోర్టు వివాదాల స్థలాలు, ఖాళీ స్థలాలు, గుర్తించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

– రాజాం/ బొబ్బిలిరూరల్/వంగర

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



రామభద్రపురం: పత్తిపంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న ఏఓ శివ

రామభద్రపురం: పత్తిసాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఎం.శివ తెలిపారు. మండల కేంద్రం రామభద్రపురంలో మంగళవారం'పొలం పిలుస్తోంది' కార్యక్ర మం నిర్వహించారు.ఈసందర్భంగా ఏఓ శివ రైతులకు ఆరుతడి పంటలసాగుపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రధానంగా పత్తి పంటలో రసం పీల్చుపురుగు నివారణకు, మెగ్నీషియం సూక్ష్మపోషకాల లోపాల నివారణకు పాటించాల్సిన యాజ మాన్య పద్ధతులను వివరించారు.అలాగే మొక్కజొన్న పంటలో రెండో దఫా నానో యూరియా పిచి కారీ చేయాలని చెప్పారు. వీఏఏలు పి.వెంకటరమణ, ఎస్.జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

తెర్లాం: ఖరీఫ్ వరినాట్లు వేసేముందు తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) బి.శ్రీనివాసరావు సూచించారు. కుసుమూరు గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి నారు చివర్లను తుంచి దూరం దూరంగా నాటుకోవాలన్నారు. దూరం దూరంగా నాట్లు వేయడం ద్వారా పంటకు గాలి, వెలుతురు బాగా తగిలి దుబ్బు బాగా పెరుగుతుందని చెప్పారు. పంటకు కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ఎక్కువగా వేయాలని సూచించారు. ఏఈఓలు కృష్ణ, వెంకటేష్,పాల్గొన్నారు.

వేస్ట్ డీకంపోజర్‌పై అవగాహన

బొబ్బిలిరూరల్: మండలంలోని గొర్లెసీతారాంపురం, కమ్మవలస గ్రామాల్లో బొబ్బిలి ఏడీఏ మజ్జి శ్యామసుందర్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వేస్ట్ డీ కంపోజర్‌తో సేంద్రియ ఎరువు తయారీపై రైతులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. రైతులు పంటలకు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని ఏడీఏ సూచించారు. కౌలు రైతులు రైతుసేవా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ సహాయంతో పాటు బ్యాంకుల నుంచి రు ణాలు పొందేందుకు వివరాలు ఆన్‌లైన్‌లో నమో దు చేసుకోవడం తప్పనిసరి అని తెలియజేశారు. వీఏఏలు హైమావతి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

- మాజీ ఎమ్మెల్యే శంబంగి ధ్వజం



మాట్లాడుతున్న శంబంగి, తదితరులు

బొబ్బిలి: రాష్ట్రంలో ఎంతో ఉన్నత స్థితిలోకి వెళుతున్న విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, బొబ్బిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమలు చేసిన నాడు–నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలే మారిపోయాయన్నారు. ఇంగ్లిష్ మీడియంతో పాటు మధ్యాహ్న భోజన పథకంలో మెనూ మార్చడం, విద్యార్థులకు యూనిఫాం, బ్యాగులు, పుస్తకాలు, బూట్లు అందించడం, రక్షిత మంచినీరు అందించడం, అమ్మ ఒడి పథకం, ఇతర సంస్కరణలతో విద్యాశాఖను వినూత్న ఆలోచనలతో తీర్చిది ద్దారని గుర్తు చేశారు. విద్యారంగంలో జగన్ తీసుకువచ్చిన సంస్కరణలను చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్ చెడగొడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సబ్జెక్టు టీచర్లను నియమించిన సంగతిని గుర్తు చేశారు. ఇప్పుడు ఎవరు ఏ సబ్జెక్టు బోధిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ తన అనుయాయులకు చెందిన చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు లబ్ధి చేకూర్చే ఉద్దేశంతోనే చంద్రబాబు ఇలా వ్యవహరిస్తున్నారన్నారు.మొత్తం విద్యావ్యవస్థనే సర్వనాశనం చేసి తిరిగి ఉద్ధరించినట్టు మాట్లాడుతున్నారన్నారు. ప్రజలు, విద్యార్థులు, యువత అంతా చూస్తున్నారనీ, కూటమి నాయకులకు సరైన ప్రాయశ్చిత్తం ఉంటుందని జోస్యం చెప్పారు. వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు, తమ్మిరెడ్డి దామోదరరావు, తదితరులున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



రేగిడి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం జయలక్ష్మి,తదితరులు



సంతకవిటి: ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామపెద్దలు

రేగిడి: ఉణుకూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేసి వేరే పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు ఎం.సింహాచలం, తుమ్మి వెంకటరమణను హెచ్‌ఎం జయలక్ష్మి ఆధ్వ ర్యంలో సహోపాధ్యాయులు మంగళవారం ఘనంగా సత్కరించారు.అతిథిగా హాజరైన ఎంఈఓ ఎం.వి.ప్రసాదరావు ఉపాధ్యాయులను శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపిక లు అందజేశారు.ఉపాధ్యాయులు శ్రీరాములునాయుడు,నాగరాజు, క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ కె.శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ సుశీల పాల్గొన్నారు.

జావాంలో..

సంతకవిటి: మండలంలోని జావాం గ్రామ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీ అయిన ఇద్దరు ఉపాధ్యాయులకు ఆగ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. సర్పంచ్ బోనెల ప్రసాదరావు, హెచ్‌ఎం విశ్వేశ్వరరావు, గ్రామపెద్దలు అచ్యుతరావు, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజలు

మోదుగులపేటలోని కాశీవిశ్వేశ్వర ఆలయంలో మహిళలు మంగళగౌరీ దేవి వ్రతం, సామూహిక కుంకుమ పూజలు చేశారు. శ్రావణమాసం మొదటి మంగళవారం కావడంతో ఈ పూజలు చేశారు.

– సంతకవిటి



రక్తదానంపై అపోహలు వీడాలి



అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని వ్యవసాయ శాఖ ఏడీ కె.చంద్రరావు పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రాజాంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రాజాం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 22 మంది వ్యవసాయశాఖ సిబ్బంది రక్తదానం చేశారు. ఏడీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. రెడ్‌క్రాస్ సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, నాలుగు మండలాల ఏఓలు సీహెచ్.రఘునాథ్, సీబీ యశ్వంత్, టి.కన్నబాబు, బి.శ్రీనివాసరావు, వీఏఏలు, రెడ్‌క్రాస్ సభ్యులు గోవిందరావు, సుధాకర్, రాంబాబు పాల్గొన్నారు.

– రాజాం సిటీ

దురలవాట్లకు ఆకర్షితులు కావొద్దు

విద్యార్థులు దురలవాట్లకు ఆకర్షితులై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని రాజాం టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ హితవు పలికారు. రాజాం పట్టణ పరిధి డోలపేట హైస్కూల్‌లో మంగళవారం 'సంకల్పం' కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్‌తో కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ గంజాయి, హెరాయిన్, బ్రౌన్ సుగర్ వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండా లన్నారు. ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు కృషిచేయాలని సూచించారు. హెచ్‌ఎం ఆర్.వి.జి.ఎస్. మురళీకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ ఆర్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – రాజాం సిటీ

